# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 జనవరి 27, 2015

పారదర్శకమైన పారిశ్రామిక విధానంతో పాటు హైదరాబాద్‌కు ఉన్న సానుకూల భౌగోళిక, వాతావరణ పరిస్థితులు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ రాష్ట్రం అత్యంత అనుకూలమైనదిగా విశ్వవ్యాప్తంగా అనేక సంస్థలు భావిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. కెనడాకు చెందిన ఫెయిర్ ఫాక్స్ (FAIRFOX) కంపెనీ ఛైర్మన్ ప్రేమ్‌వాస్త నేతృత్వంలోని ప్రతినిధులు బృందం మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసింది. ఫెయిర్ ఫాక్స్ (FAIRFOX) అంతర్జాతీయ పెట్టుబడి సంస్థ. భారతదేశంలో వివిధ రంగాల అభివృద్ధికి ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టబోతున్నది. అందులో భాగంగానే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడానికి ఈ బృందం వచ్చింది. తెలంగాణలో ఇంకా ఏ ఏ రంగాలలో పెట్టుబడులు పెట్టవచ్చనే విషయంపై ముఖ్యమంత్రిని సంప్రదించారు. దేశంలో అభివృద్ధి పథంలో ఉన్న రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం చేసే పనులలో పాలు పంచుకోవాలన్నది తమ ఉద్దేశమని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం రహదారుల అభివృద్ధికి, మంచినీటి వసతులు కల్పించడానికి, విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ముఖ్యమంత్రి వారికి వివరించారు. హైదరాబాద్ నగరంలో నిర్మించతలపెట్టిన స్కైవేలు, రోడ్డు సపరేటర్లపై ముఖ్యమంత్రి వారికి వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ రాష్ట్రం అత్యంత అనుకూలమైనదని వివరించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధితో పాటు ఇతర పనుల్లో కూడా పాలు పంచుకుంటామని వారు చెప్పారు.

సమావేశంలో ఫెయిర్ ఫాక్స్ ఎండి మాధవన్ మీనన్, డైరెక్టర్ అథప్పన్, వినోద్, లీ సంస్థ ఎండి డా.ఫణిరాజ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, సిఎంఓ ముఖ్య కార్యదర్శి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం